RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -109 పేజీలు - 04 వెల - 04/- బుధవారం 6 మే 2026

# టీడీపీ మహానాడు వేదిక ఖరారు..

- తొలిసారిగా నెల్లూరు జిల్లాలో టీడీపీ మహానాడు
- మే 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు నిర్వహణ
- వేదికగా కొడవలూరు మండలం ఇఫ్కో సెజ్ ఖరారు
- మే 6న మహానాడు ప్రాంగణంలో భూమిపూజ
- 5 లక్షల మంది కి పైగా హాజరవుతారని అంచనా



**అమరావతి మే 5ఆంధ్ర ప్రగతి**

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) వార్షిక మహానాడుకు వేదిక, తేదీలు ఖరారయ్యాయి. ఈ ఏడాది మహానాడును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం**మిగతా 2లో...**

# సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య 37కు పెంపు

- దేశాభివృద్ధికి కీలక నిర్ణయాలు
- రూ. 1,52,702 కోట్ల నిధుల మంజూరు
- చెరుకు రైతుల కోసం లక్ష కోట్లు కేటాయింపు
- మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు
- సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు
- ఉన్నత న్యాయస్థానంలో మరో నలుగురు జడ్జిల పెంపు
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ,మే 5ఆంధ్ర ప్రగతి**

:దేశాభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా కేంద్ర క్యాబినెట్ ఇవాళ సంచలన నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు కీలక ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు ఆమోదం తెలుపుతూ దాదాపు రూ. 1,52,702 కోట్ల నిధులను మంజూరు చేసింది. మౌలిక సదుపాయాలు, వ్యవసాయం**మిగతా 2లో...**

# 'క్యారియర్' కిక్..




- రూ.1000 కోట్లతో ఏసీల తయారీ ప్లాంట్
- ఏపీకి మరో భారీ విదేశీ పెట్టుబడి
- శ్రీసిటీలో ఏసీల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న క్యారియర్
- రూ.1000 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ.. 3000 మందికి ఉపాధి
- రేపు పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న మంత్రి నారా లోకేశ్
- మూడు దశల్లో 2028 నాటికి పూర్తికానున్న ప్రాజెక్ట్

**అమరావతి మే 5ఆంధ్ర ప్రగతి :**ఏపీ పారిశ్రామిక రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ప్రపంచ ప్రఖ్యాత ఎయిర్ కండిషనర్ (ఏసీ) తయారీ దిగ్గజం 'క్యారియర్' రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీసిటీలో రూ. 1000 కోట్ల వ్యయంతో అత్యాధునిక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ పరిశ్రమకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ (బుధవారం) **మిగతా 2లో...**

# ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి


- పోలవరంకు జాతీయ హోదా ఇచ్చి, తెలంగాణను విస్మరిస్తే ఎలా
- ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వక పోవడం వివక్షే
- ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం సరికాదు
- నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమే
- ప్రధాని మోడీకి భట్టి విక్రమార్క విజ్ఞప్తి



**రాజన్నసిరిసిల్ల, మే 5ఆంధ్ర ప్రగతి**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిజైన్ చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తక్షణమే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లా జిల్లా గంబిరావుపేట గ్రామంలోని పంతులుగారి తోటలో బయోస్టాట్రమ్**మిగతా 2లో...**



# ఆకివీడు రామాలయ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

- : పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు!
- గత 80 ఏళ్లుగా అక్కడ రామాలయం ఉందన్న హైకోర్టు
- రికార్డులను పరిశీలించిన తర్వాతే ఆలయ నిర్మాణానికి అధికారులు అనుమతినిచ్చారని వెల్లడి

**అమరావతి మే 5ఆంధ్ర ప్రగతి**

పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో రామాలయ నిర్మాణంపై దాఖలైన అభ్యంతరాలను హైకోర్టు తోసిపుచ్చింది. ఆలయ నిర్మాణానికి అధికారులు ఇచ్చిన అనుమతులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం... ఆలయానికి సంబంధించిన చారిత్రక ఆధారాలను సమర్థించింది.గత 80 ఏళ్లుగా అక్కడ రామాలయం ఉన్నట్లు రికార్డులు**మిగతా 2లో...**

# శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక

- ప్రభుత్వం ఏర్పాటుపై సమావేశంలో చర్చ
- మెజార్టీ కోసం గవర్నర్‌ను15 రోజులు గడువు కోరిన టివికె
- పొత్తు కోసం ఎవరినీ అడుక్కోబోమని స్పష్టీకరణ



**2లో.**

# రాజీనామా చేయను

కుట్ర వల్లే ఓడిపోయాం

:టీఎంసీ అధినేత మమతా బెనర్జీ



# విశాఖ రైల్వే జోన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్..

- విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు గెజిట్ జారీ
- జూన్ 1, 2026 నుంచి అధికారికంగా కార్యకలాపాల ప్రారంభం
- దేశంలో 18వ రైల్వే జోన్‌గా దక్షిణ కోస్తా రైల్వే జోన్ గుర్తింపు
- గుంతకల్, గుంటూరు, విజయవాడ డివిజన్లు ఈ జోన్ పరిధిలోకి
- ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని హామీని నెరవేర్చిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ,మే 5ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు కల సాకారమైంది. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే (రాజశీ=) జోన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ కొత్త జోన్ 2026, జూన్ 1 నుంచి కార్యకలాపాలు ప్రారంభిస్తుందని నోటిఫికేషన్‌లో పేర్కొంది. దీంతో, భారతీయ రైల్వేలో **మిగతా 2లో...**





# గనులతో ఉపాధి

## రూ.1.90 లక్షల కోట్ల పెట్టుబడి, 1.52 లక్షల ఉద్యోగాలు

### సమీక్షలో సిఎం చంద్రబాబు

**అమరావతి మే 5ఆంధ్ర ప్రగతి**

ఇనుప ఖనిజ నిల్వలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని.. ఆదాయం, ఉపాధి అవకాశాలు లభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. గనుల శాఖపై క్యాంపు కార్యాలయం లో ముఖ్యమంత్రి సమీక్షను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 1,938 మిలియన్ టన్నుల వరకు ఐరన్ ఓర్ నిల్వలు కలిగి ఉండటంతో అధిక ఆదాయం పొందేందుకు అవకాశం ఉందన్నారు. ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా సంస్థ 17.8 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తుండగా, రాయలసీమలో జేఎస్‌డబ్ల్యు **మిగతా 2లో...**



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## విశాఖ రైల్వే జోన్‌కుకేంద్రం గ్రీన్ సిగ్నల్..

**మొదటిపేజీ తరువాయి**

దక్షిణ కోస్తా రైల్వే 18వ జోన్‌గా అవతరించనుంది.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లో ఇచ్చిన హామీ మేరకు ఈ జోన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కొత్త జోన్ పరిధిలోకి ప్రస్తుతం ఉన్న గుంతకల్, గుంటూరు, విజయవాడ డివిజన్లు వస్తాయి. అదేవిధంగా, ప్రస్తుత వాల్తేరు డివిజన్‌ను విభజించి, దానిలోని కొంత భాగాన్ని విశాఖపట్నం డివిజన్‌గా ఏర్పాటు చేసి కొత్త జోన్‌లో కలుపుతారు. మిగిలిన భాగాన్ని రాయగడ కేంద్రంగా కొత్త డివిజన్‌ను ఏర్పాటు చేసి, దానిని ఈస్ట్ కోస్ట్ రైల్వే (ఙజశీ=) పరిధిలో ఉంచుతారు.

ఇటీవల ఏప్రిల్ 28న విశాఖపట్నంలో పర్యటించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, జూన్ 1వ తేదీ నుంచి జోన్ కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనకు అనుగుణంగానే తాజాగా కేంద్రం గెజిట్ విడుదల చేసింది. ఈ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే పరిపాలన, కార్యకలాపాలు మరింత మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు.

## 'క్యారియర్' కిక్..

**మొదటిపేజీ తరువాయి**

శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

**మూడు దశల్లో నిర్మాణం.. 3000 మందికి ఉపాధి**

సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని శ్రీసిటీ పారిశ్రామికవాడలో 39 ఎకరాల విస్తీర్ణంలో క్యారియర్ తన నూతన ప్లాంట్‌ను నిర్మించనుంది. మొత్తం రూ.1000 కోట్ల పెట్టుబడిని 2028 నాటికి మూడు దశల్లో పెట్టనుంది. దేశంలో ఏసీలతో పాటు హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్ (ను౫ూఱ) ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడమే లక్ష్యంగా ఈ యూనిట్‌ను స్థాపిస్తోంది. అత్యాధునిక మౌలిక వసతులు, స్మార్ట్ తయారీ టెక్నాలజీతో ఈ ప్లాంట్‌ను తీర్చిదిద్దనున్నారు. దీనివల్ల ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరగడంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి.

**భారత్‌లో కార్యకలాపాల విస్తరణ**

అమెరికాకు చెందిన క్యారియర్ సంస్థకు భారత్‌లో ఐదు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఇప్పటికే హర్యానాలోని గుర్‌గ్రామ్‌లో ఒక తయారీ యూనిట్‌తో పాటు హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఈ సంస్థ నిర్వహిస్తోంది. తాజాగా శ్రీసిటీలో ఏర్పాటు చేయనున్న ఈ యూనిట్, దేశంలో సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు దోహదపడనుంది. వ్యూహాత్మకంగా శ్రీసిటీని ఎంచుకోవడం ద్వారా దక్షిణాది రాష్ట్రాల మార్కెట్‌తో పాటు ఎగుమతులకు కూడా అనుకూలంగా ఉంటుందని కంపెనీ భావిస్తోంది. ఈ భారీ పరిశ్రమ రాకతో తిరుపతి జిల్లా పారిశ్రామిక ముఖచిత్రం మరింత మారనుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఆకివీడు రామాలయ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

స్పష్టంగా చెబుతున్నాయని న్యాయస్థానం పేర్కొంది. అధికారులు అన్ని రకాల ఆధారాలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని కోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో అధికారుల నిర్ణయంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తూ, పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో ఆకివీడు రామాలయ నిర్మాణానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయినట్లయింది. భక్తులు ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.ဝ

## టీడీపీ మహానాడు వేదిక ఖరారు..

జరగనుంది. పార్టీ చరిత్రలో నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహించడం ఇదే ప్రథమం.

మహానాడు వేదికగా నెల్లూరు జిల్లాలోని కొడవలూరు మండలంలో ఉన్న ఇఫ్కో కిసాన్ స్పెషల్ ఎకనామిక్ జోన్ ప్రాంగణాన్ని ఎంపిక చేశారు. ఈ నెల 6వ తేదీన మహానాడు పనులకు భూమిపూజ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మందికి పైగా పార్టీ శ్రేణులు, ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా ఇఫ్కో సెజ్‌లో దాదాపు 150 ఎకరాల స్థలాన్ని సిద్ధం చేస్తున్నారు.మంత్రులు పి. నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి సహా పలువురు సీనియర్ నేతల బృందం జిల్లాలోని పలు ప్రాంతాలను పరిశీలించిన అనంతరం, తుది నిర్ణయం తీసుకుని ఈ వేదికను ఖరారు చేసింది. భూమిపూజ అనంతరం సభా ప్రాంగణం, వాహనాల పార్కింగ్, ఇతర సౌకర్యాల కోసం ఏర్పాట్లను వేగవంతం చేయనున్నారు.

## శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక

**ప్రభుత్వం ఏర్పాటుపై సమావేశంలో చర్చ**

**మెజార్టీ కోసం గవర్నర్‌ను15 రోజులు గడువు కోరిన టివికె**

**పొత్తు కోసం ఎవరినీ అఉక్కోబోమని స్పష్టీకరణ**

**చెన్నై,మే 5ఆంధ్ర ప్రగతి** తమిళనాడులో అత్యధిక స్థానాలు సాధించిన టీవీకే పార్టీ మెజారిటీకి కొద్ది దూరంలో ఉంది. ఇదే సమయంలో పార్టీ లెజిస్లేటివ్ లీడర్‌గా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ పార్టీ ప్రకటించింది. మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో విజయ్‌ను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఏర్పాటుపై కూడా చర్చించారు. ప్రభుత్వ ఏర్పాటుకు కొన్ని సీట్లు తక్కువగా ఉన్న అంశాన్ని నేతలు ప్రస్తావించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ.. రాజకీయపరంగా ఆత్మగౌరవం విషయంలో తమ పార్టీ రాజీపడబోదన్నారు. పొత్తు విషయంలోనూ తమ పార్టీ స్పష్టమైన వైఖరితో ఉందని ఆ పార్టీ నేతలు తెలిపారు. అధికారం చేపట్టేందుకు అవసరమైన మద్దతు కోసం తమ పార్టీ ఎవరినీ అడుక్కోబోదని తెలిపారు. ఇక, మెజారిటీ నిరూపించుకునేందుకు టీవీకే నేతలు గవర్నర్‌ను కలిసి 15 రోజుల సమయం కోరారు. 234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులో టీవీకే 108 సీట్లు సాధించి, అతిపెద్ద పార్టీగా మారింది. అధికారం చేపట్టాలంటే మరో 10 సీట్లు అవసరం. టీవీకేకు 35 శాతం ఓట్లు పోలయ్యాయి. మరోవైపు కాంగ్రెస్‌తో పొత్తు కోసం టీవీకే ప్రయత్నిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు కాంగ్రెస్‌తో రాయబారం నడుస్తోందని తెలుస్తోంది. విజయ్ తండ్రి చంద్రశేఖర్ కూడా కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గు చూపుతున్నారు. విజయ్ పార్టీ టీవీకే అధికారం చేపట్టాలంటే పొత్తు పెట్టుకోక తప్పని పరిస్థితి. విజయ్ ఎవరితో పొత్తువైపు మొగ్గు చూపుతారో తెలియాలి.

## రాజీనామా చేయను

### కుట్ర వల్లే ఓడిపోయాం

### :టీఎంసీ అధినేత మమతా బెనర్జీ

**కోల్‌కతా:మే 5ఆంధ్ర ప్రగతి** పశ్చిమబెంగాల్లో తాము బీజేపీతో పోరాడలేదని ఆ పార్టీ కోసం పని చేసిన ఎన్నికల సంఘంతో పోరాడామని టీఎంసీ అధినేత్రి మమత బెనర్జీ వ్యాఖ్యానించారు. తన జీవితంలో ఇలాంటి ఎన్నికలు ఎప్పుడూ చూడలేదన్నారు. తాను సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ ఓటమి ప్రజాతీర్పు వల్ల కాదని.. కుట్ర కారణంగానేనని అన్నారు. ఫలితాల అనంతరం.. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేశ్ యాదవ్ తదితర నేతలు తనకు ఫోన్ చేసి సంఘీభావం తెలిపారన్నారు. ఇకపై 'ఇండియా' కూటమి బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. "ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ.. ఈవీఎంలను తారుమారు చేస్తూ.. సీఈసీ ఓ విలన్ లా మారింది. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా ఈవీఎంలలో 80 నుంచి 90 శాతం చార్జ్ ఉంటుందా? అదెలా సాధ్యం? ఎన్నికలకు రెండ్రోజుల ముందు.. మా పార్టీ శ్రేణులను అరెస్టు చేయడం మొదలుపెట్టారు. అన్నిచోట్లా సోదాలు నిర్వహించారు. ఐపీఎస్, ఐఏఎస్ అధికారు లందరినీ మార్చేశారు. ఎన్నికల సంఘంతో కలిసి బీజేపీ గేమ్ ఆడింది. మేం అన్ని యంత్రాం గాలకు వ్యతిరేకంగా పోరాడాం. సర్ పేరిట 90 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించారు. మేం కోర్టుకు వెళ్లేది 32 లక్షల పేర్లను చేర్చారు" అని అన్నారు

# గనులతో ఉపాధి

**మొదటిపేజీ తరువాయి**

సంస్థ కూడా భారీ ప్లాంట్ ఏర్పాటు చేయనుందన్నారు. 2035 నాటికి వీటి సామర్థ్యం ఏడాదికి 20 మెట్రిక్ టన్నులకు పైగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం పెంచే దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని మొత్తం 17 ఐరన్ ఓర్ బ్లాకులకు, ఇప్పటికే కేటాయించినవి మినహా, మిగిలిన బ్లాకులను వివిధ సంస్థలకు కేటాయించాలని అధికారులకు స్పష్టం చేశారు. 2030 నాటికి ఏడాదికి 30 మెట్రిక్ టన్నులు, 2035 నాటికి ఏడాదికి 113 మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలన్నారు. రానున్న రోజుల్లో ఐరన్ ఓర్ వినియోగం 4 రెట్లు పెరిగే అవకాశం ఉందని, రాష్ట్రాన్ని స్టీల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఇనుప ఖనిజం లభ్యత అద్భుత అవకాశంగా పేర్కొన్నారు. ఈ రంగంలో రూ.1.90 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.52 లక్షల ఉద్యోగాలు సృష్టి జరుగుతుందన్నారు. అలాగే, తక్కువ గ్రేడ్ మాగ్నటైట్ ఖనిజాన్ని ప్రాసెస్ చేయడానికి ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని నిర్దేశించారు. ఖనిజాల అన్వేషణ వేగంగా చేపట్టడంతో పాటు, లీజుల అనుమతులు త్వరితగతిన మంజూరు చేసేలా అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాన్ని మించి గనుల శాఖలో 108 శాతం ఆదాయాన్ని ఆర్జించినట్లు అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో గనుల శాఖ రూ. 3,416 కోట్ల ఆదాయం సాధించిందని, ఇది అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 32 శాతం ఎక్కువని వెల్లడించారు. 2026-27 సంవత్సరానికి గత ఏడాది కంటే 36 శాతం అధికంగా రూ.4,650 కోట్ల లక్ష్యాన్ని ఈ సమీక్షలో నిర్ణయించారు. గనుల శాఖలో ఆదాయం పెంచేందుకు మైనింగ్ లీజుల రేషనలైజేషన్, లైమ్ స్టోన్ ఉత్పత్తి పెంపు, కొత్త లీజుల మంజూరు వంటి చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర, ప్రభుత్వ సలహాదారు సతీష్ రెడ్డి, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఏపీఎండీసీ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 37కు పెంపు

**మొదటిపేజీ తరువాయి**

, సెమీకండక్టర్ రంగాలకు ఈ నిధులను కేటాయించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రం భారీ కేటాయింపులు చేసింది. చెరకు రైతులకు తీపి కబురు అందించింది. 2026-27 సంవత్సరానికి గాను చెరకు 'ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్' కోసం ఏకంగా రూ. 1 లక్ష కోట్లను కేటాయించింది. కాటన్ మిషన్.. పత్తి ఉత్పాదకతను పెంచేందుకు 'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు మంజూరు చేసింది. టెక్నాలజీ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ప్రకటించింది. క్రిస్టల్ మ్యాట్రిక్స్ లిమిటెడ్.. సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటు కోసం ఈ సంస్థకు రూ. 3,068 కోట్లు కేటాయించారు. సుచి సెమికాన్ ప్రైవేట్ లిమిటెడ్.. మరో యూనిట్ కోసం రూ. 868 కోట్లు మంజూరు చేశారు. రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు మూడు కీలక మార్గాల్లో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. నగద - మథుర రైల్వే లైన్ నిర్మాణానికి రూ. 16,403 కోట్లు, గుంతకల్ - వాడి లైన్ నిర్మాణానికి రూ. 4,758 కోట్లు కేటాయించారు. ఇది తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. బుర్హ్వాల్ - సీతాపూర్ రైల్వే లైన్‌కు రూ. 2,276 కోట్లు కేటాయించారు. వీటితోపాటు మరికొన్ని ఇతర కీలక నిర్ణయాలను కేంద్ర క్యాబినెట్ తీసుకుంది. ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ కోసం రూ. 18,100 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. షిప్పింగ్ రంగం.. వడినార్‌లో ఓడల మరమ్మత్తుల సౌకర్యాల అభివృద్ధికి రూ. 1,570 కోట్లు కేటాయించారు. సుప్రీంకోర్టు బలోపేతం.. అత్యున్నత న్యాయస్థానం పనితీరును మరింత మెరుగుపరచడానికి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఒక కీలక విధాన నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదించింది. దీంతోపాటు, సుప్రీంకోర్టులో మరో నలుగురు న్యాయమూర్తులను పెంచడానికి కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో దేశ అత్యున్నత న్యాయస్థానంలో జడ్జిల సంఖ్య 33 నుంచి 37కు చేరుతుంది. ఈ భారీ కేటాయింపులు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, భారీగా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది.

## ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

**మొదటిపేజీ తరువాయి**

టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని ఒక ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని నాటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ, తెలంగాణలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా ఆ హోదా కల్పించకపోవడం తెలంగాణ రాష్ట్రం పట్ల చూపుతున్న వివక్షకు నిదర్శనమన్నారు. తెలంగాణలో రైతులు పండించే ప్రతి పంటను కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం, నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. కేవలం కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించి మిగిలిన వాటి విషయంలో కేంద్రం తప్పించుకుంటే ప్రయత్నం చేయడమేనని, రాష్ట్రం సేకరించిన ప్రతి గింజను కేంద్రమే సేకరించి సకాలంలో నిధులు విడుదల చేయాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్టులను నిర్మించి, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందించి రైతులకు అండగా నిలబడిందన్నారు. వ్యవసాయ రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ వరి గడ్డిని మురిగిపోకుండా ఉపయోగించి బయో గ్యాస్ ఉత్పత్తి చేసే బృహత్తర ఆలోచనను కాంగ్రెస్ ప్రభుత్వం కార్యరూపంలోకి తెస్తోందన్నారు. సాధారణంగా పంట కోతల అనంతరం రైతులు పొలాల్లోనే గడ్డిని కాల్చివేయడం వల్ల వాతావరణం కలుషితమై ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పడిపోతున్న తరుణంలో, ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. దీనివల్ల పర్యావరణానికి హాని కలగడమే కాకుండా, రైతులకు వ్యర్థాల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అభివృద్ధి చెందిన దేశాల బాటలో మన రైతాంగం కూడా అడుగులు వేయాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు. సమాజానికి ఆహారాన్ని అందించే రైతు, ఆరోగ్యకరమైన గాలిని కూడా అందించాలనే ఉద్దేశంతో పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ఎం-లాంట్లకు సరఫరా చేయాలని కోరారు. మరోవైపు, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంట మార్పిడి విధానాన్ని రైతులు పాటించాలని కోరారు. కేవలం వరి మీదనే ఆధారపడకుండా ఉద్యానవన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించిన పుడే ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. వీటి సాగు వల్ల రైతులకు ఆదాయం పెరగడమే కాకుండా సమాజానికి పోషక విలువలతో కూడిన ఆహారం అందించిన వారవుతారని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పండించిన ప్రతి గింజకూ కనీస మద్దతు ధర (ఓ-ఙూ) కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉందని. మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారానే వ్యవసాయం పండుగలా మారుతుందని, ఈ మార్పులో రైతులందరూ భాగస్వాములు కావాలని కోరారు.

## కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి

**హోర్ముజ్‌లో మళ్లీ కాల్పుల మోతలు**

**మా నౌకలపై దాడి చేస్తే తుడిచిపెడతాం : ట్రంప్**

**దూకుడుగా వ్యవహరిస్తే ఊబిలో పడతారు : ఇరాన్**

**యూఏఈ ఓడరేవుపై ఇరాన్ డ్రోన్ దాడి**

**ముగ్గురు భారతీయులకు గాయాలు**

**టెహ్రాన్ :మే 5ఆంధ్ర ప్రగతి**

మధ్యప్రాచ్యంలో మరోసారి ఘర్షణలు మొదలయ్యాయి. ఇరాన్, అమెరికా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉన్నదీ లేనిదీ తెలియని పరిస్థితి నెలకొంది. హోర్ముజ్ జలసంధిలో ఇరు పక్షాలు కాల్పులకు దిగాయి. కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉన్నదా అని అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిరాకరించారు. ఇరాన్ వైపు నుంచి దూసుకొచ్చిన 19 క్షిపణులు, డ్రోన్లను తన గగనతల రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని, డ్రోన్ దాడిలో ఫుజైరా ప్రాంతంలో ని చమురు ఓడరేవు వద్ద మంటలు వ్యాపించాయని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తెలిపింది. ఇదిలావుండగా పర్షియన్ గల్ఫ్‌లో తమ నౌకలపై దాడి చేస్తే ఈ భూమి పైనే లేకుండా తుడిచిపెడతానని ఇరాన్ దళాలను ట్రంప్ హెచ్చరించారు. రాజకీయ సంక్షోభానికి సైనిక పరిష్కారం ఉండదు : ఇరాన్ రాజకీయ సంక్షోభానికి సైనిక పరిష్కారం ఉండదని హోర్ముజ్‌లో ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు నిరూపిస్తున్నాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ చెప్పారు. దుందుడుకు చర్యలకు పాల్పడితే ఊబిలో కూరుకుపోతారని ఆయన అమెరికా, యూఏఈలను హెచ్చరించారు. పాకిస్తాన్‌తో జరుపుతున్న చర్చలు పురోగతిలో ఉండగానే అమెరికా ఊబిలోకి దిగుతోందని, దాని మిత్రదేశం యూఏఈ కూడా అదే పని చేస్తోందని అన్నారు. హోర్ముజ్ జలసంధి నుంచి నౌకలను బయటికి పంపే విషయంలో సాయపడదానికి అమెరికా ముందుకు తెచ్చిన 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' ప్రణాళికను ఆయన ఎద్దేవా చేశారు. ఆమోదయోగ్యం కాదు : కేంద్రం యూఏఈలోని ప్రధాన చమురు ఓడరేవుపై జరిగిన దాడిలో ముగ్గురు భారత జాతీయులు గాయపడడంపై కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఈ చర్య ఆమోదయోగ్యం కాదని తెలిపింది. 'శత్రుత్వానికి వెంటనే స్వస్తి చెప్పాలని, పౌర మౌలిక సదుపాయాలను, ప్రజలను లక్ష్యంగా చేసుకోవడం ఆపేయాలని మేము కోరుతున్నాం' అని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. చర్చలు, దౌత్యం ద్వారా మాత్రమే సమస్యను పరిష్కరించుకోవాలన్న తన వైఖరిని పునరుద్ఘాటించింది. మంటల్లో చిక్కుకున్న దక్షిణ కొరియా నౌక ఇదిలావుండగా దక్షిణ కొరియాకు చెందిన ఓ నౌక సోమవారం హోర్ముజ్‌లో మంటలలో చిక్కుకుంది. అంతకుముందు నౌకలో పేలుడు సంభవించింది. నౌకను తనిఖీ చేసి అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు సమీపంలోని ఓడరేవుకు తరలిస్తున్నారు. అగ్నిప్రమాదానికి కారణమేమిటో తెలుసుకునేందుకు విచారణ జరుపుతున్నామని సియోల్ విదేశాంగ శాఖ తెలిపింది.

**సిద్ధంగా ఉన్నాం : ట్రంప్**

స్థావరాలను ఆయుధ సామాగ్రితో నింపేశాం

వాషింగ్టన్ : గల్ఫ్‌లో చిక్కుబడిపోయిన నౌకలు, వాటి సిబ్బందికి సాయపడేందుకు అమెరికా చేపట్టిన ఆపరేషన్ హోర్ముజ్ జలసం ధిలో ఉద్రిక్తతలకు దారితీస్తోంది. హోర్ముజ్‌పై పట్టును చాటిచెప్పేందుకు ప్రయత్నిస్తున్న ఇరాన్ తన దిగ్బంధాన్ని కొనసాగిస్తోంది. మరోవైపు ఇరాన్‌కు చెందిన ఆరు చిన్న పడవలను ధ్వంసం చేశామని, క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్లను అడ్డుకున్నామని అమెరికా తెలిపింది. అయితే ఈ వాదనను ఇరాన్ తోసిపుచ్చింది. గల్ఫ్‌లోని ఇంధన చెక్‌పాయింట్ వద్ద 800కు పైగా నౌకలు, వాటిలోని 20 వేల మంది సిబ్బంది చిక్కుబడి పోయారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడుతూ 'గతంలో కంటే మా వద్ద మరిన్ని ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉంది. మా వద్ద అత్యుత్తమ సామగ్రి ఉంది. ప్రపంచవ్యాప్తంగా మాకు బలగం ఉంది. ప్రపంచవ్యాప్తంగా మా స్థావరాలు ఉన్నాయి. వాటన్నింటినీ ఆయుధ సామగ్రితో నింపేశాం. అవసరమైనప్పుడు వాటన్నింటినీ ఉపయోగిస్తాం' అని చెప్పారు. ఇదిలావుండగా తమ రక్షణలో ఉన్న నౌకలను లక్ష్యంగా చేసుకొని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) సహా ఇరాన్ దళాలు క్షిపణులు, డ్రోన్లు, వేగవంతమైన పడవలతో దాడులు చేశాయని అమెరికా సెంట్రల్ కమాండ్ అధిపతి అడ్మిరల్ బ్రాడ్ కూపర్ రాయిటర్స్ వార్తాసంస్థకు తెలియజేశారు. అయితే వాటన్నింటినీ తిప్పికొట్టామని చెప్పారు. అమెరికా చేపట్టిన 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' ఆపరేషన్‌లో పదిహేను వేల అమెరికా దళాలు, నేవీ డిస్ట్రాయర్లు, వందకు పైగా యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు భాగస్వాములవుతున్నాయి.హోర్ముజ్‌లో ఇరాన్ అమర్చిన మందుపాతరలను విజయవంతంగా తొలగించామని, అమెరికా పతాకంతో ఉన్న రెండు వాణిజ్య నౌకల రక్షణలో వివిధ దేశాలకు చెందిన నావలను సురక్షితంగా జలసంధిని దాటిస్తున్నామని అమెరికా చెప్పింది. అయితే హోర్ముజ్‌ను గత కొన్ని గంటలుగా వాణిజ్య నౌకలేవీ దాటలేదని ఐఆర్‌జీసీ తెలిపింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## మే 10 వ తేదీ న నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు.

**..పురుషులు , మహిళల ప్రత్యేక విభాగాలలో.**

**..నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో.**

**..రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:**



ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10 వ తేదీ , ఆదివారం ఉదయం 9 గంటల కు టెక్కే లో భరతమాత గుడి ఎదురుగా ఉన్న నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నంద్యాల జిల్లా స్థాయి టీం విభాగం పురుషులు మరియు మహిళలకు ప్రత్యేక విభాగాలలో చెస్ పోటీలు ఎన్.ఆర్.జి. చెస్ అకాడమీ గౌరవ అధ్యక్షులు రాజేష్, కె.వి.ఆర్ హాస్పిటల్ ప్రముఖ ఎముకల, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.రాజశేఖర్ రెడ్డి, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ ఆనంద గుప్తా, కరస్పాండెంట్ కృష్ణ సాయి రోహిత్ ల సహకారంతో నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్.జి.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు మే నెలలో బాపట్లలో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారుఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.

## కొత్తూరు సుబ్బరాయున్ని దర్శించుకున్న

## ఆల్ ఇండియా రైడర్ రాము..!

**-సైకిల్ యాత్రకుడు రాము ఆచార్యను సత్కరించిన కంపమల్ల సుబ్బ సత్యనారాయణ స్వామి.**

**ఆంధ్ర ప్రగతి పాణ్యం మే 05:**



సేవ్ ట్రీస్ సేవ్ వాటర్" అనే నినాదంతో విశాఖపట్నం కి చెందిన కర్రీ రాము ఆచార్య (21) సైకిల్ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేస్తూ పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామానికి చేరుకున్న సందర్భంగా కంపమల్ల సుబ్బ సత్యనారాయణ స్వామి మరియు కుటుంబ సభ్యులు ఆప్యాయంగా పలకరించి ఘనంగా సత్కరించారు. విశాఖపట్నానికి చెందిన 21 ఏళ్ల యువకుడు కర్రి రాము ఆచార్య పర్యావరణ పరిరక్షణ కోసం "సేవ్ ట్రీస్ సేవ్ వాటర్" అనే నినాదంతో సైకిల్ యాత్రను కొనసాగిస్తూ నేపాల్, భూటాన్ దేశాలతో పాటు భారతదేశంలోని 28 రాష్ట్రాలు, మరియు కేంద్రపాలిత ప్రాంతాలు, ఎన్నో దేవాలయాలు సైకిల్ మీద ప్రయాణం చేస్తూ మొత్తం 51,000 కిలోమీటర్ల సైకిల్ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసి ఈరోజు శ్రీ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తూరు దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సుబ్బ సత్యనారాయణ స్వామి కుటుంబ సభ్యులు తమ నివాసానికి ఆహ్వానించి, పర్యావరణ పరిరక్షణ కోసం విశేష కృషి చేస్తున్న ఆయనను అభినందించి, వేద ఆశీర్వచనం చేశారు.

## కర్నూలు ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా.!

**ఆంధ్ర ప్రగతి కర్నూలు టౌన్ మే 05:**




కర్నూలు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఐదో తేదీ మంగళవారం నాడు మినీ జాబ్ మేళ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అపోలో ఫార్మసీ యందు ఉద్యోగ ఇంటర్వ్యూలు నిర్వహించటం జరిగినది. ఇందులో 61 మంది నిరుద్యోగులు హాజరైయ్యారు. అందులో 27 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగినదని జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి శ్రీమతి పి. దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువతి ,యువకులు మరియు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాసు బుక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు.



**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు మే 05:**

నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండలం నారాయణపురం గ్రామం నందు స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మీ భూమి మీ హక్కు పట్టాదారు పాసు బుక్కుల పంపిణీ కార్యక్రమంలో మండల తహసీల్దార్ పద్మావతమ్మ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల సురేష్ రెడ్డి, కంచర్ల మనోహర్ చౌదరి,తాటికొండ బుగ్గరాముడు గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వీరు మాట్లాడుతు గత ప్రభుత్వంలో రైతులను మోస పరిచి పట్టాదారు పాసుబుక్కుల పైన జగన్ ఫోటో చిత్రీకరించడం చాలా బాధాకరం అని వీరు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ ఫొటోతో చిత్రీకరించిన పాసుబుక్కులు రద్దుచేసి ప్రభుత్వం రాజముద్ర కలిగిన పాసుబుక్కులు చిత్రీకరించడం జరిగింది అని వారు అన్నారు.వాటిని ఈరోజు ఉదయం నారాయణపురం గ్రామం నందు రైతులకు పంపిణీ చేయడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు చంద్రయ్య,పాల శంకర్, అశోక్,ఎర్ర లింగారెడ్డి వీఆర్వో లు,సచివాలయ సిబ్బంది మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా ఆర్థిక వృద్ధి లక్ష్యాల సాధనకు

# సమన్వయంతో కృషి చేయాలి.

**..వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఆశించిన పురోగతి లేదు. -..సేవా రంగం పనితీరు తక్కువడ మెరుగుదలపై దృష్టి అవసరం.**

**..వృద్ధిరేటును రూ. 50,711 కోట్లకు పెంచే లక్ష్యం. -..తలసరి ఆదాయం పెంపుకు శాఖల సమిష్టి కృషి అవసరం. -..జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 05:**

జిల్లాలో ఆర్థిక వృద్ధి లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా మానవ వనరుల కేంద్రంలో ఆర్థిక వృద్ధి లక్ష్యాల సాధనపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా సుమారు రు. 20,395 కోట్ల ఆదాయం సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. ఇందులో ఉద్యానవనం 37%, పశుసంవర్ధక శాఖ 32%, వ్యవసాయం 21%, మత్స్యశాఖ 4%, అటవీశాఖ 3% వాటా కలిగి ఉన్నాయని వివరించారు. గత సంవత్సరం రు. 16,000 కోట్ల ఆదాయంతో పోలిస్తే ఈ సంవత్సరం లక్ష్యం పెంచినప్పటికీ, ప్రస్తుతం సాధన ఆశించిన స్థాయిలో లేదని, కేవలం సుమారు 9.88% వృద్ధి మాత్రమే నమోదైందని తెలిపారు. పారిశ్రామిక రంగంలో 2024-25లో రు. 7,894 కోట్ల ఆదాయం సాధించగా, 2025-26లో రు.13,286 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. తయారీ రంగం, నిర్మాణ రంగం, గనులు మరియు విద్యుత్ రంగాలు ఆశించిన స్థాయిలో పురోగతి సాధించకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశ్రమల అభివృద్ధి సక్రమంగా లేకపోతే జిల్లా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. సేవా రంగానికి సంబంధించి 2024-25లో రు.17,999 కోట్ల సాధనతో 11.77% వృద్ధి నమోదు చేసినప్పటికీ, ఇతర రంగాలతో పోలిస్తే ఇది తక్కువగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రాబోయే ఏడాదిలో కనీసం 15% వృద్ధిని సాధిస్తూ రు. 20,800 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. జిల్లా స్థూల దేశీయ ఉత్పత్తి ను 2024-25లో రు. 43,694 కోట్ల నుండి 2025-26లో రు. 50,711 కోట్లకు పెంచాలని, తలసరి ఆదాయాన్ని రు. 2,05,327 నుండి రు. 2,35,209కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం వృద్ధి రేటు 10% వద్దే ఉండటం గమనార్హమని, నిర్దేశించిన 15% లక్ష్యాన్ని చేరుకోవడానికి అన్ని శాఖలు మరింత కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

కీలక పనితీరు సూచికల నమోదు విషయంలో నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంకాలు అదే సంవత్సరంలో నమోదు కావాలని, ఆలస్యం చేస్తే అవి పాత లెక్కల్లోకి వెళ్లిపోతాయని తెలిపారు. వివిధ శాఖలకు కేటాయించిన గ్రేడింగ్‌లో బి-గ్రేడ్ మరియు సి-గ్రేడ్ వచ్చిన విభాగాలపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పనితీరును మెరుగుపరచుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పంట బీమా, ఉత్పాదకత, కౌలు రైతులకు రుణాలు, పాఠశాల మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సేవలు, పోలీసు శాఖలో కేసుల పరిష్కారం వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి పెరగడం అత్యంత ముఖ్యమని, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కనీసం 80% దాటేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొన్ని శాఖల్లో ప్రజల అసంతృప్తి అధికంగా ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

జిల్లా స్థాయిలో శుభ్రత, మౌలిక సదుపాయాలు, సేవల నాణ్యత మెరుగుపరచడంలో సంబంధిత అధికారులు మరింత ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి సమీక్షలో జిల్లా స్థానం మెరుగుపడేలా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని, లక్ష్య సాధనలో ఎటువంటి రాజీ ఉండదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఓ ఓబులేసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎగ్ కార్ట్ లను పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**..నంద్యాల మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:**

నంద్యాల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (సివిఏపియు) కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెప్మా మరియు నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన ఎగ్ కార్ట్ ల పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన స్వయం ఉపాధి పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు మంత్రి ఫరూక్ 'ఎగ్ కార్ట్' లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు మరియు మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ ఎగ్ కార్డ్ ల ద్వారా లబ్ధిదారులు స్వయం ఉపాధి పొంది తమ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చని అన్నారు.



ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, సిటీ మిషన్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, యంగ్ ప్రొఫెషనల్ చెన్నయ్య, మున్నా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు రైతుల గోడు పట్టదా..?

**..మొక్కజొన్న రైతులకు క్వింటా 2,400 మద్దతు ధర ఇవ్వాలి.**

**.నష్టపోయిన మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి. -..సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్).**

**ఆంధ్ర ప్రగతి డోన్ మే 05:**

మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ... సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు నిరసన నిర్వహించి అనంతరం తహశీల్దార్ నాగమణికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించిన అనంతరం

సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్న, ఏపీ రైతు సంఘం నాయకులు సోమన్న, నాగేశ్వరరావు లు మాట్లాడుతూ...



రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, క్వింటా మొక్కజొన్నకు గరిష్ట మద్దతు ధరల ప్రకారం 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని, నంద్యాల జిల్లాలో రబీ సీజన్లో సుమారు15వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని, మార్చి చివరి నుండే మొక్కజొన్న పంట మార్కెట్ కు వచ్చిందని, కేంద్ర ప్రభుత్వం క్వింటా మొక్కజొన్నకు 2,400 రూపాయలు మద్దతు ధర ప్రకటించినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్న పంటను కొనుగోలు చేసే విషయంలో ముందుకు రాకపోవడంతో వ్యాపారస్తులు సిండికేట్ గా మారి క్వింటా మొక్కజొన్నను 1,700 లోపు కొనుగోలు చేస్తున్నారని , దీనివల్ల క్వింటాకు 700 చొప్పున ఎకరానికి 21వేల నష్టం రైతులకు వస్తున్నది, మొక్కజొన్న పండించిన రైతాంగంలో చిన్న, సన్నకారు, కౌలురైతులే అధిక సంఖ్యలో ఉన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, దుక్కి, కోత, నూర్పిడి, ట్రాక్టర్ల అద్దెలు విపరీతంగా పెరిగిపోయాయని, కొన్ని ప్రాంతాల్లో కౌలురెట్లు కూడా పెరిగాయి, మార్కెట్లో లభిస్తున్న ధర చూస్తే కనీసం సాగు ఖర్చులు వస్తాయని గ్యారెంటీ కూడా కనిపించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తూ మొక్కకొన్న రైతులు మార్కెట్లో అమ్ముకున్న ధరకు, మద్దతు ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చెల్లించటానికి కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని కోరారు. కానీ ఇంత వరకు అటు కేంద్ర ప్రభుత్వం గానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ మొక్కజొన్న కొనుగోలు చేయటానికి ఎటువంటి నిర్ణయం జరగలేదు, వ్యత్యాస ధర చెల్లించడానికి కూడా ఎటువంటి చర్యలు చేపట్లేదు, పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్నను మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేస్తున్నాయి. కానీ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం రైతుల గోడు పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, ఏపీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సోమన్న, నాగేశ్వరరావు, చంద్రమోహన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏవైఎఫ్ మండల కార్యదర్శి మధు, సిపిఐ, రైతు సంఘం నాయకులు ప్రదీప్, ఉదయ్, పూసల రాముడు, ధనుంజయ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## దళితురాలు పెంచుకున్న చెట్లను కాల్చిన వ్యక్తికి..

# చట్టం నీడలో రక్షణ కల్పిస్తున్న ఎస్సై

**..బాపుల దొడ్డిలో బాధితులకు అందని ద్రాక్షలా న్యాయం. ..ఎస్సై మారుతికి దళితులంటే చులకనా లేక నిందితులంటే ప్రేమనా.?**

**..మనిషంత చెట్టుని కాల్చినా మసకబారిన ఎస్సై కన్నులు**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా మే 05:** ఎవరిపైన అయినా దాడి చేస్తే చెట్టంత మనిషిని కొడుతున్నారు అంటాం అలాంటిది మనిషిలా మమకారంతో పెంచుకున్న మనిషి అంత నీడనిచ్చే చెట్టునే కాల్చివేసిన ఘటన చట్టం అతనికి చుట్టంగా మారిన సంఘటన పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ లో చూడవచ్చు. వివరాల్లోకి వెళితే పెద్ద కడుబూరు మండలం బాపుల దొడ్డి గ్రామంలో దళితురాలు మాణిక్యమ్మ తనకు చెందిన కొట్టాలకు పక్కన రెండు టెంకాయ చెట్లు పెంచుకుంది. దళితురాలైన మాణిక్యమ్మపై కక్ష పెంచుకొని అహంకార మదంతో బోయ మునిగేరి నరసింహులు అనే వ్యక్తి కాపుకు వచ్చిన టెంకాయ చెట్లకు నిప్పు పెట్టడం జరిగింది. నిప్పు పెట్టిన వ్యక్తిపై నిప్పులు చేరగాల్సిన పెద్ద కడుబూరు మండల ఎస్సై మారుతి నిప్పులు కురిపించకపోగా అతనిపై చల్లని చూపు చూపించడం ఏంటని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. చట్టం ద్వారా బాధితురాలికి న్యాయం చేయాల్సిన ఒక ఎస్సై చెట్టును కాల్చిన వ్యక్తికి చట్టం నీడలో రక్షణ కల్పించడం దేనికి సంకేతం. దళితులంటే చులకననా లేక నిందితులంటే ప్రేమనా అన్నది తెలియాలి. ఏ ఆర్థిక ప్రయోజనాలో అడ్డం పెట్టుకుని నిందితులకు సహాయం చేస్తున్నాడు అన్నది



సుస్పష్టంగా అందరికీ అర్థమయ్యే విషయం. బాధితులకు రక్షణ కల్పించాల్సిన ఎస్సై నిందితులకు రక్షణ కల్పిస్తుంటే పోలీస్ స్టేషన్లో బాధితుల ఆర్తనాదాలు అరణ్య రోధనలా మారిపోయాయి. ఈసారి చెట్లకు నిప్పు అంటించి కాల్చారు మరొకసారి ఇల్లును మమ్మల్ని కాలిస్తే దిక్కెవరు అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటన జరిగి 30 రోజులు గడిచినా బాధితులు పలుమార్లు తమ దగ్గర ఉన్న ఆధారాలతో మరియు సిసి టీవీ ఫుటేజీతో స్టేషన్కు వెళ్లి తమ గోడు విన్నవించుకోగా ఎస్సై వారినే దూషించడం పరిపాటిగా మారిపోయింది. దాంతో విసుగు చెందిన బాధితురాలు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు అయిన కదిరికోట బతుకమ్మ ను న్యాయం చేయమని ఆశ్రయించడం జరిగింది. దాంతో ఆమె బాధితులతో పాటు సోమవారం జిల్లా హెడ్ క్వార్టర్ లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనకు హాజరై ఎస్పీ గారికి బాధితుల తరపున ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. అయినా కూడా ఎస్సై బాధితులకు న్యాయం చేయకుండా బాధితుల ఉద్దేశపూర్వకంగా కాల్చిన, మరియు దళిత బాధితురాలికి ఆర్థిక నష్టాన్ని కలిగించే విధంగా నీడను, ఫలాలను ఇచ్చే చెట్టును కాల్చిన బోయ నరసింహులుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లేని పక్షంలో తమ సంఘం ద్వారా పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ ముందు బైఠాయిస్తామని బతుకమ్మ హెచ్చరించారు. అసలు పోలీస్ స్టేషన్లు ఉన్నవి బాధితుల కోసమా లేక నిందితుల



కోసమా అంటూ ఆమె మండిపడ్డారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మరియు జిల్లా కలెక్టర్ సిరి బాధితుల తరపున చొరవ తీసుకొని వారికి న్యాయం చేయాలని లేకపోతే కలెక్టరేట్ ముందు మౌన ప్రదర్శన మరియు మున్ముందు రిలే నిరాహార దీక్షలు చేపడతామని పేర్కొన్నారు.

## కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న కంచర్ల సురేష్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి వెలుగోడు మే 05:** శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండలం లో వెలసిన అబ్దుల్లాపురం జమ్ములా పరమేశ్వరి దేవి ఆలయంలో తాటికొండ వారు కేశఖండన మహోత్సవంలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు తాటికొండ మల్లికార్జున ఏకైక కుమారుని కేశఖండన మహోత్సవంలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకుడు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల సురేష్ రెడ్డి తెలుగుగంగ ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షులు మాజీ సంతజూటూరు సొసైటీ చైర్మను కంచర్ల మనోహర్ చౌదరి బేడా బుడగ జంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి నంద్యాల38 వార్డ్ వైయస్సార్ నగర్ టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు. తదితరులు పాల్గొన్నారు.

## జనగణన ప్రక్రియలో.. బయోమెట్రిక్, ఓటీపీలు అడగరు

**..జనగణన పేరుతో ఓటిపిలు అడిగితే సైబర్ మోసం.**

**..కొందరు సైబర్ నేరగాళ్లు మోసాలు చేస్తారు.**

**..సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**

**..కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా క్రైమ్ మే 05:** ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల మేరకు జనగణన ( సెన్సస్) జరుగుతున్న సందర్భంగా కొందరు సైబర్ నేరగాళ్లు ఇటువంటి అవకాశాలతో సామాన్య ప్రజలను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడతారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటువంటి మోసాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జనగణన సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటిపి లను అడగరని, అలాగే వేలిముద్రలు లేదా కంటి ఐరిస్ వంటి బయోమెట్రిక్ వివరాలను అడగరు అని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.

ఎవరైనా ఈ విధంగా వివరాలు కోరితే వెంటనే నిరాకరించాలని సూచించారు.

**ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడని వివరాలు:**

ఆధార్ నంబర్పాన్ నంబర్బ్యాంక్ ఖాతా వివరాలుడెబిట్/క్రెడిట్ కార్డ్ పిన్, సి వి విఓటీపీ లు

ఇలాంటి వివరాలు ఎవరైనా అడిగితే అది ఖచ్చితంగా మోసం అని గుర్తించాలన్నారు. అలాగే తెలియని లింక్లు క్లిక్ చేయరాదని, అపరిచితులు సూచించిన యాప్లను డౌన్లోడ్ చేయరాదని హెచ్చరించారు. జనగణన ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేటర్ వద్ద ఉన్న అధికారిక సెన్సస్ షీట్లోని ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు ఇవ్వాలని, ఆ ప్రశ్నలను ప్రజలు స్వయంగా పరిశీలించుకోవచ్చని తెలిపారు. మీ ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా సందేహాస్పద పరిస్థితులు ఉన్నా వెంటనే డయల్ 112 లేదా 100 కు కాల్ చేయాలని, లేక సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని సూచించారు. ఏదైనా సైబర్ మోసం జరిగినట్లు అనుమానం వచ్చిన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్లైన్కు కాల్ చేయడం లేదా **www.cybercrime.gov.in** వెబ్సైట్లో ఫిర్యాదు నమోదు చేయాలని కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరగాళ్లు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేసే అవకాశం ఉన్నందున, వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితులతో పంచుకోవద్దని కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి వేగం.

**..మే నెల లక్ష్యాల మేరకు పంపిణీ పూర్తి చేయాలి: సీసీఎల్ఏ.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 05:** జిల్లాలో ఈ నెలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ జి. జయలక్ష్మితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్లో ఆమె ఈ విషయాన్ని వివరించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి రీ–సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారం, పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, రెవెన్యూ క్లినిక్ల నిర్వహణ తదితర అంశాలపై సీసీఎల్ఏ జి. జయలక్ష్మి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్తో పాటు ల్యాండ్ అండ్ సర్వే విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీసీఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ, మే



నెలకు కేటాయించిన లక్ష్యాల మేరకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ నెలలో పంపిణీ చేయాల్సిన పాస్ పుస్తకాల కోసం రైతుల వివరాలు, భూమి విస్తీర్ణం తదితర సమాచారాన్ని ముందుగానే సిద్ధం చేసుకుని, ప్రచురణకు ముందు అన్ని వివరాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. అలాగే, 22ఏ భూ సమస్యల పరిష్కారంలో భాగంగా నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములకు సంబంధించిన మార్గదర్శకాలు, ప్రభుత్వ ఉత్తర్వులను క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ల ద్వారా అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి ఈ–కేవైసీ ప్రక్రియను పూర్తి చేసి, రైతులకు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 22ఏ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్లలో వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు స్వయంగా పరిశీలించి, దరఖాస్తుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.

# ప్రధాని మోదీ సారథ్యంలో..

## గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న బీజేపీ ప్రభుత్వం.

**--2014 నుండి 2026 వరకు నంద్యాల జిల్లాలో 366 కి.మీ. మేర పీఎంజీఎస్వై రోడ్లు**

**-కేంద్ర నిధులతో మారిన గ్రామీణముఖచిత్రం. ..నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:** గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి రహదారులే కీలకమని, భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పల్లె ప్రగతికి పెద్దపీట వేస్తోందని బీజేపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పేర్కొన్నారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పీఎంజీఎస్వై) ద్వారా జిల్లాలో గత 12 ఏళ్లలో జరిగిన అభివృద్ధిపై ఆయన మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

**రూపురేఖలు మారిన నంద్యాల జిల్లా:**

2014 నుంచి 2026 మధ్య కాలంలో నంద్యాల జిల్లావ్యాప్తంగా పీఎంజీఎస్వై నిధులతో గ్రామీణ రహదారుల ముఖచిత్రం మారిపోయిందని మధు వివరించారు. జిల్లాలో సుమారు 366 కిలోమీటర్ల మేర నాణ్యమైన తారు రోడ్లను నిర్మించి, మారుమూల గ్రామాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చారు.

వంతెనల నిర్మాణం: వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రధాన ప్రాంతాల్లో మూడు భారీ వంతెనలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.

**రైతన్నకు అండగా..**

"మెరుగైన రోడ్డు సౌకర్యంతో రైతులు తమ పంట ఉత్పత్తులను మార్కెట్లకు తరలించడం సులభతరమైంది. రవాణా ఖర్చులు తగ్గడంతో



పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వచ్చింది" అని మధు అన్నారు. అత్యవసర సమయాల్లో వైద్య సేవలు పొందడానికి, విద్యార్థులు పట్టణాలకు వెళ్లడానికి ఈ రహదారులు ఎంతో దోహదపడుతున్నాయని చెప్పారు. 'వికసిత గ్రామాలతోనే వికసిత భారత్' సాధ్యమని, మోదీ ఆలోచనా విధానంతోనే ప్రతి పేదవాడికి అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ఆయన స్పష్టం చేశారు

## డ్రోన్ సిటీ ఏర్పాటు కు సంబంధించి.. పనులలో పురోగతి తీసుకొని రావాలి.

**..ఇంచార్జి కలెక్టర్ నూరుల్ ఖమర్.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు, మే 05:** డ్రోన్ సిటీ ఏర్పాటు కి సంబంధించి చేపడుతున్న పనులలో పురోగతి తీసుకొని రావాలని ఇంచార్జి కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఓర్వకల్లు మండలం చింతలపల్లి గ్రామంలో చేపడుతున్న డ్రోన్ సిటీ నిర్మాణం పనులను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ అధికారులతో కలిసి భూసేకరణ ప్రక్రియ, మౌలిక సదుపాయాలైన రోడ్లు, విద్యుత్, మరియు నీటి సరఫరా పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. డ్రోన్ తయారీ, టెస్టింగ్, మరియు పరిశోధనలకు అవసరమైన మౌలిక వసతులను వేగంగా పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూ సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఓర్వకల్లు తహసిల్దార్ విద్యా సాగర్, ఏ పి ఐ ఐ సి డిఈ సందీప్, తదితరులు పాల్గొన్నారు .



## పెండింగ్‌లో ఉన్న 22ఏ భూముల తొలగింపు ప్రక్రియ నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలి.

**..ఇంచార్జి కలెక్టర్ నూరుల్ ఖమర్.**




**ఆంధ్ర ప్రగతి కర్నూలు, మే 05:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 22ఏ భూముల తొలగింపు ప్రక్రియ నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ నూరుల్ ఖమర్ తహసిల్దార్ లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు,జాయింట్ కలెక్టర్ లతో సిసిఎల్ఏ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ రీ–సర్వే కి సంబంధించి ప్రస్తుతం 5వ దశలో ఈ కేవైసీ గ్రౌండ్ ట్రూతింగ్ జరుగుతుందని సంబంధిత పనులు సక్రమంగా నిర్వహించాలన్నారు. సర్వే సమయంలో రైతుల నుంచి ఈ కేవైసీ తీసుకోవడం వల్ల వారికి సర్వే గురించి అవగాహన ఉంటుందని మరియు పారదర్శకత పెరుగుతుందని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. రీ సర్వే కి సంబంధించి డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్ పుస్తకాల ఈ కేవైసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మే సైకిల్‌కు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్ పంపిణీ 100% పూర్తి కావాలన్నారు. పి జి ఆర్ ఎస్ కి సంబంధించి పిటిషన్ల పరిష్కారంలో లోపాలను తగ్గించాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, ఏడి సర్వే మురళి కృష్ణ, సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITOR.PRINTED,PUBLISHED AND OWENED BY CHINNA MATHANGI SREENIVASULU AND PRINTED AT:JRD PUBLICATIONS, # 11-107, ABBAS NAGAR, DISTRICT- KURNOOL,ANDHRA PRADESH- 518002 AND PUBLISHED FROM #24-100B, HARIJANAWADA, NANDYAL, ANDHRA PRADESH- 518501 RNI : APTEL/2023/89112, PHONE NO: 81211 33006, EMAIL ID : SREENIVAS.CM77@GMAIL.COM




# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న డాక్టర్లు

- ఇంజక్షన్ డోస్ ప్రాణం తీశిందా..?
- 8 నెలల పాప మృతి కలకలం.
- పసికందు ప్రాణాలపై ప్రయోగాలా..?
- డాక్టర్‌పై అనేక ఆరోపణలు.
- నిర్లక్ష్య వైద్యం ఎనిమిది నెలల పాపబలి.
- బాధ్యులపై చర్యలు కోరుతున్న కుటుంబం.
- మంత్రి ఇలాకాలో సంచలనం ...
- పాప మృతిపై దుమారం.





**! ఆంధ్ర ప్రగతి బనగానపల్లె మే 05:**
నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. జలుబు,దగ్గు చికిత్స కోసం తీసుకెళ్లిన 8 నెలల పసికందు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం తీవ్ర కలకలం రేపుతోంది.

సురేఖ మెటర్నిటీ & చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో చికిత్స అనంతరం పాప పరిస్థితి ఒక్కసారిగా విషమించి ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు,స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బనగానపల్లె మండలం పసుపల గ్రామానికి చెందిన కమలహాసన్‌నాగేశ్వరి దంపతుల కుమార్తె శ్రీ సత్యకు జలుబు,దగ్గు సమస్యలతో మంగళవారం నాడు మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఆస్పత్రికి తీసుకువచ్చారు.అక్కడ విధుల్లో ఉన్న డాక్టర్ సునీల్ కుమార్ రాజు పాపకు మూడు ఇంజక్షన్లు ఇవ్వగా,కేవలం కొన్ని సెకండ్ల వ్యవధిలోనే పాప అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

పరిస్థితి విషమించడంతో డాక్టర్ స్వయంగా అంబులెన్స్ ఏర్పాటు చేసి,నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా,అక్కడి వైద్యులు పాప అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

అయితే,అంబులెన్స్‌లో ప్రయాణించే సమయంలో పాప పరిస్థితిపై తమకు స్పష్టమైన సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు వాపోతున్నారు.

ఈ ఘటనతో ఆస్పత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.అధిక డోస్ ఇంజక్షన్లు ఇవ్వడం వల్లే పాప మృతి చెందిందని ఆరోపిస్తూ,బాధ్యుడైన డాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు,బంధువులు మరియు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఇది మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో ఇలా జరగడం పట్ల స్థానికులు ప్రజలు మరియు ప్రజాసంఘాల నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు, నిర్లక్ష్యంగా వైద్యం చేసిన డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాలని ప్రజలు కోరుతున్నారు.

పోలీసులు,వైద్యాధికారులు స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజా సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నాయి.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పురాతన కాకుండా జిల్లా వైద్యశాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

---

# నంద్యాల మున్సిపాలిటీ వాటర్ వర్క్స్ లో రూ..3 కోట్ల గోల్మాల్..?



- .నంద్యాల మున్సిపాలిటీలో వాటర్ వర్క్ లో కొళాయి కనెక్షన్ ఆన్లైన్ పై భారీగా గోల్మాల్.
- ...3 కోట్ల గోల్మాల్ జరిగినట్టు సమాచారం.
- ...వాటర్ వర్క్ లో ఓ ఉద్యోగి బదిలీ అవుతుండడంతో బయటకు వస్తున్న బాధితులు.
- ...గతంలో బట్టబయలు చేయడంతో 228 కనెక్షన్లు తొలగించిన అధికారులు.
- ..నేటికి కొళాయి కనెక్షన్లు ఆన్లైన్ లో లేకపోవడం గమనార్హం.
- ...విజిలెన్స్,ఏసీబీ అధికారులు లోతుగా విచారిస్తే గోల్మాల్ బయట పడుతుంది.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ మే 05:**
నంద్యాల మున్సిపాలిటీ గోల్మాల్ కు వేదికగా మారిందిఅధికారులు,క్రింది స్థాయి సిబ్బంది ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు నష్టం కలిగిస్తున్న ఉన్నతాధికారులు కనీసం విచారణ కూడా చేయకపోవడంతో అధికారులకు ఆడిందే ఆట,పాడిందే పాటగా మారింది.నంద్యాల మున్సిపాలిటీలో కమషియల్ కనెక్షన్లు నేటికి ఎన్ని ఉన్నాయో ఆన్లైన్ చేయకపోవడం విశేషం.ఈ గోల్మాల్ కు సూత్రధారిగా వ్యవహరిస్తున్న ఓ కింది స్తాయి ఉద్యోగి మరో ప్రాంతానికి బదిలీ అవుతుండడంతో బాధితులు బయటకు వస్తున్నారు.కొందరు అధికారులు,ఆ ఉద్యోగి దాదాపు 3 కోట్ల మేరా గోల్మాల్ చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.విజిలెన్స్,ఏసీబీ అధికారులు లోతుగా విచారణ చేస్తే గోల్మాల్ విషయం బయటపడుతుంది.వివరాల్లోకి వెళితే నంద్యాల మున్సిపాలిటీలో కొళాయి కనెక్షన్లు రెండు విధానాలు ఉంటాయి.ఇళ్లకు డొమెస్టిక్,వ్యాపారాలకు కమర్షియల్ కనెక్షన్లు ఇస్తారు.ప్రభుత్వం ఇంటికి కనెక్షన్ ఇవ్వడానికి చలానా రూపంలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఉన్న డబ్బు కడితే యజమాని పేరు మీద కనెక్షన్ ఇస్తారు.గతంలో కంప్యూటర్లు లేకపోవడంతో అధికారులు పుస్తకాల్లో రాసిందే తెలుస్తోంది.మరో వైపు వ్యాపారస్తులకు హోటల్స్,లాడ్జి,అపార్ట్మెంట్ ,ఆసుపత్రి,కళాశాలలు,హాస్టల్స్,అపార్ట్మెంట్ ఇలా కమర్షియల్ క్రిందికి వస్తాయి.వీటికి కనెక్షన్ ఇవ్వాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం లక్షల్లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది.వ్యాపారస్తులకు ఇచ్చే కనెక్షన్ కు తప్పకుండా వాటర్ కు సంబంధించిన మీటర్ బిగిస్తారు.వెయ్యి లీటర్ల నీళ్ళు వాడుకుంటే ప్రభుత్వానికి 20 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.అప్పట్లో అంటే దాదాపు 2000 నుంచి కనెక్షన్లు ఇస్తూ వస్తున్నారు.పుస్తకాల్లో నమోదు చేయడంతో లెక్కలు ఎవరికి తెలియకుండా గుట్టుగా కొన్ని కమేషియల్ కనెక్షన్లు ఇచ్చి భారీగా డిపాజిట్ వసూలు చేశారు కానీ ప్రభుత్వ ఖాతాలో జమ లేకపోవడం విశేషం.గతంలో లోతుగా దర్యాప్తు చేసి ఆసక్తికర విషయాలు తెలుసుకొని ప్రజల ముందుకు తీసుకొచ్చింది.పరిస్థితులకు అనుగుణంగా పుస్తకాల నుంచి కంప్యూటర్ యుగం వచ్చింది.ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని చేసినా కంప్యూటర్లో నిక్షిప్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే వాటర్ వర్క్ లో కమర్షియల్ కనెక్షన్ లు డొమెస్టిక్ కనెక్షన్ గా నమోదు చేశారో లేదో తెలియదు కానీ భారీగా డిపాజిట్లు తీసుకున్నట్టు సమాచారం.వాటర్ వర్క్ లో కమర్షియల్ కనెక్షన్లు గోల్మాల్ బయటపడడంతో అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దాదాపు 228 కనెక్షన్లు తొలగించారు.ఇంతవరకు బాగుంది తొలగించిన కనెక్షన్ లు అసలు ఆన్లైన్ లో నమోదు అయ్యి ఉన్నాయా లేదా,డిపాజిట్ లు ప్రభుత్వ ఖాతాలో వేసారా,అధికారుల ఖాతాలో పడ్డాయా అనే విషయాన్ని గోప్యంగా పెట్టారు.ప్రభుత్వ లెక్కల్లో మాత్రం గత రెండేళ్ల క్రితం వరకు 303 కమర్షియల్ కనెక్షన్లు ఉన్నట్టు చెపుతున్నారు కానీ పూర్తి వివరాలు ఆన్లైన్లో ఉన్నాయో లేదో మిలియన్ డాలర్ల ప్రశ్న.మరో వైపు ఇటీవల విచారణ చేస్తే ప్రస్తుతం 308 కనెక్షన్లు ఉన్నట్టు చెపుతున్నారు.ప్రస్తుతం కట్ చేసినవే 228 ఉంటే ఇంకాస్ ఎన్నో కనెక్షన్లు అనధికారికంగా ఉన్నట్టు సమాచారం.అధికారుల తనికిల్లో బయటపడి 228 కనెక్షన్లు కట్ చేసిన వివరాలు వాటర్ వర్క్ డి.ఈ వద్ద కనెక్షన్ దారుల పేర్లు,ఫోన్ నంబర్ల ఉన్నా నేటికి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం అంతుపట్టడం లేదు.మరో వైపు ఈ గోల్మాల్ కు సూత్రధారి అయిన ఓ చిరు ఉద్యోగి మరో ప్రాంతానికి బదిలీ అవుతుండడంతో కొందరు బాధితులకు కలవరం మొదలైంది.గతంలో కనెక్షన్లు పొందిన వారి వద్దకు అధికారులు వెళ్ళి లక్షల్లో డిపాజిట్ చేయాలని చేయకపోతే కనెక్షన్ తొలగిస్తామని చెప్పడంతో గతంలో చెల్లించామని ఇప్పుడు మళ్ళీ చెల్లించాలని వత్తిడి చేయడం తో తప్పు మీరు చేసి మళ్ళీ మాస్ వద్దకు వస్తె ఎలా అని నిలదీస్తున్నారు.సమాచారం అధికారుల వద్ద పూర్తిగా ఉన్నా విచారణ ఎందుకు చేయడంలేదో అర్థం కానీ పరిస్థితి.ఆ చిరు ఉద్యోగి ఇక్కడ నుంచి మరో చోటికి బదిలీ అయితే ఆయన స్థానంలో వచ్చే ఉద్యోగిపై ఈ గోల్మాల్ బాగోతం మెడకు చుట్టుకుంటుందని తెలుస్తోంది.రూపాయి,రెండు రూపాయలు కాదు విజిలెన్స్,ఏసీబీ అధికారులు వాటర్ వర్క్ లో పుస్తకాల్లో వివరాలు,ఆన్లైన్ లో నమోదుపై పూర్తి విచారణ చేస్తే గోల్మాల్ బాగోతం బయటపడుతుంది.విచారణ చేసి గోల్మాల్ బయటపెడతారో, లైట్ గా తీసుకొని విచారణ చేయకుండా ఉంటారో వేచిచూద్దాం